సూర్య
www.suryaa.com
15 Jun 2025 - Page 8

# పేస్‌లో ఘనంగా తృతీయ గ్రాడ్యుయేషన్ డే



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్‌కళాశాలకి సంబంధించి తృతీయ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం ఎస్‌జి విఎస్ కన్వెన్షన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల వైస్ చైర్మన్ మద్దిశెట్టి వాసు బాబు, ఎం.ఎస్ సుబ్రహ్మణ్యం (డెలివరీ హెడ్ టిసిఎస్), శరణం నరేంద్ర కుమార్ (వైస్ చైర్మన్ సిఐఐ ఆంధ్రప్రదేశ్) కల్లూరి శ్రీనివాసరెడ్డి(డైరెక్టర్-సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్ క్వాల్ కామ్) హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముందుగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ అతిథులకు పుష్ప గుచ్ఛాలు, పూలమాల, జ్ఞాపికలతో సత్కరించి సభకు పరిచయం చేశారు. పరీక్షా నియంత్రణాధికారి జి.ఇ.బాబు అధ్యాపకులను, తల్లిదండ్రులను, పట్టభద్రులందరికీ స్వాగతం పలికి సభను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ మద్దిశెట్టి వాసు బాబు మాట్లాడుతూ విద్యార్థులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల నిబద్ధత విలువలను పాటించారని అలాగే కళాశాల నుండి గ్రాడ్యుయేట్స్ అయినా ప్రతి ఒక్కరిని అభినందించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎం.ఎస్.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ యువ ఇంజనీర్లు సరైన కెరీర్‌ని ఎంచుకొని అందుకు తగిన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలియజేశారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ మా కళాశాలలో నాణ్యమైన ఇంజనీరింగ్ విద్యతోపాటు ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్య శిక్షణను మొదటి సంవత్సరం నుండే కల్పిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి, కళాశాల పరీక్షా నియంత్రణాధికారి జి.ఇ.బాబు, కళాశాల డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ కె.రూప అకేష్, వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది, బిటెక్, యంటెక్, యంబిఎ 2021, 2022 అడ్మిషన్ బ్యాచ్‌ల విద్యార్థులు పాల్గొని తృతీయ గ్రాడ్యుయేషన్ డేని ఘనంగా విజయవంతం చేశారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

# పేస్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**ప్రజాశక్తి-టంగుటూరు:** స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాల తృతీయ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం ఎస్‌జివివిఎస్ కన్వెన్షన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల వైస్ చైర్మన్ మద్దిశెట్టి వాసు బాబు , ఎం.ఎస్ సుబ్రహ్మణ్యం (డెలివరీ హెడ్ టిసిఎస్), శరణం నరేంద్ర కుమార్ (వైస్ చైర్మన్ సిఐఐ ఆంధ్ర ప్రదేశ్), కల్లూరి శ్రీనివాసరెడ్డి (డైరెక్టర్ - సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్, క్వాల్‌కమ్) హాజరయ్యారు. ముందుగా కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ అతిథులకు పుష్పగుచ్ఛాలు, పూలమాల, జ్ఞాపికలతో సత్కరించి సభకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో పరీక్షా నియంత్రణాధికారి జి.ఇ.బాబు, కళాశాల వైస్ చైర్మన్ మద్దిశెట్టి వాసు బాబు, ఎం.ఎస్ సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

# పేస్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**విశాలాంధ్ర-ఒంగోలు :** స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలకి సంబంధించి తృతీయ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం 14 , 2025 ఎస్ జి వి ఎస్ కన్వెన్షన్‌లో ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల వైస్ చైర్మన్ శ్రీ మద్దిశెట్టి వాసు బాబు, ఎం.ఎస్ సుబ్రహ్మణ్యం (డెలివరీ హెడ్ టీసిఎస్), శరణం నరేంద్ర కుమార్ (వైస్ చైర్మన్ సిఐఐ ఆంధ్ర ప్రదేశ్ ), కల్లూరి శ్రీనివాసరెడ్డి (డైరెక్టర్ - సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో ముందుగా కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ అతిథులకు పుష్పగుచ్ఛాలు , పూలమాల , జ్ఞాపికలతో సత్కరించి సభకు పరిచయం చేశారు . పరీక్షా నియంత్రణాధికారి జి.ఇ.బాబు అధ్యాపకులను, తల్లిదండ్రులను, పట్టభద్రులందరికీ స్వాగతం పలికి సభను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ మద్దిశెట్టి వాసు బాబు మాట్లాడుతూ విద్యార్థులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల నిబద్ధత విలువలను పాటించారని అలాగే కళాశాల నుండి గ్రాడ్యుయేట్స్ అయినా ప్రతి ఒక్కరిని అభినందించారు. ముఖ్యఅతిథిగా హాజరైనఎం.ఎస్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ యువ ఇంజనీర్లు సరైన కెరీర్ ని ఎంచుకొని అందుకు తగిన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలియజేశారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ శ్రీ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ మా కళాశాలలో నాణ్యమైన ఇంజనీరింగ్ విద్యతోపాటు ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్య శిక్షణను మొదటి సంవత్సరం నుంచి కల్పిస్తున్నారన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి మాట్లాడుతూ పట్టభద్రులందరినీ అభినందిస్తూ మీ యొక్క తెలివితేటలు, విద్యా సమాజానికి, దేశ అభివృద్ధికి ఉపయోగపడాలని తెలియజేశారు. కళాశాల పరీక్షా నియంత్రణాధికారి జి.ఇ.బాబు మాట్లాడుతూ 2025 అకాడమిక్ ఇయర్లో ఫైనల్ ఇయర్ చదివి ఉత్తీర్ణులైన కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ , ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ , ఐటీ , ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ బ్లాక్ చైన్ టెక్నాలజీ, మెకానికల్ , సివిల్ , అలాగే మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ , మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ సహా వివిధ శాఖలకు చెందిన 1100 మంది బి. టెక్ మరియు ఎం. టెక్ విద్యార్థులకు డిగ్రీ పట్టాలను అందజేయడం సంతోషంగా ఉన్నదని హర్షం వ్యక్తం చేశారు. కళాశాల డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ శ్రీమతి కె రూప అకేష్ మాట్లాడుతూ కాలేజ్ ప్లేస్‌మెంట్ సెల్ ద్వారా, 30 ప్రసిద్ధ సంస్థలలో అర్హత కలిగిన గ్రాడ్యుయేట్లలో 70% మంది ఉన్నత ఉద్యోగాలను సాధించారని హర్షం వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం విద్యార్థులు సాఫ్ట్వేర్ ఉద్యోగాలకు సమానంగా కోరు కంపెనీలో ఉద్యోగాలు సాధించడం చాలా ఆనందంగా ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది, 2021, 2022 అడ్మిషన్ బ్యాచ్‌ల విద్యార్థులు పాల్గొని తృతీయ గ్రాడ్యుయేషన్ డేని ఘనంగా విజయవంతం చేశారు.

Date: 15/06/2025, Edition: 100(Prakasham), Page: 4
Source : https://epaper.visalaandhra.com/

ABN ఆంధ్రజ్యోతి

# ఘనంగా పేస్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే

- విద్యార్థులకు పట్టాల ప్రదానం

ఒగోలు విద్య, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం తృతీయ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నగరంలోని ఓ కన్వెన్షన్‌ల హాలులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై కళాశాల వైస్ చైర్మన్ మద్దిశెట్టి వాసుబాబు మాట్లాడుతూ విద్యార్థులు తమ సబ్జెక్టుకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నత స్థాయికి ఎదిగి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. మరో అతిథి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ యువ ఇంజనీర్లు సరైన కేరీర్‌ను ఎంపిక చేసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన ఇంజనీరింగ్ విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ఇంజనీరింగ్ డిగ్రీ పట్టాతో పాటు కంపెనీల ఉద్యోగ ఆఫర్ లేటర్లతో బయటకు పంపించాలని లక్ష్యంగా యాజమాన్యం కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా వివిధ ఇంజనీరింగ్ విభాగాలు, ఎంబీఏ, ఎంటెక్ పూర్తి చేసిన 1100 మంది విద్యార్థులకు పట్టాలను అందజేశారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలతో పాటు కోర్ విభాగాల్లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జీవీకే. మూర్తి, కొల్లూరి శ్రీనివాసరెడ్డి, సురేంద్రకుమార్. రూప అక్కేష్, జీఈ.బాబు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కరస్పాండెంట్ శ్రీధర్

15/06/2025 | Prakasam | Page : 16
Source : https://epaper.andhrajyothy.com

సాక్షి

# ఘనంగా పేస్ కాలేజీ గ్రాడ్యుయేషన్ డే

**ఒంగోలు సిటీ:** స్థానిక పేస్ ఇంజినీరింగ్ కళాశాల తృతీయ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను శనివారం ఒంగోలులోని ఎస్‌జీవీఎస్ కన్వెన్షన్లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కళాశాల వైస్ చైర్మన్ మద్దిశెట్టి వాసుబాబు, టీసీఎస్ డెలివరీ హెడ్ ఎంఎస్ సుబ్రహ్మణ్యం, సీఐఐ ఏపీ వైస్ చైర్మన్ శరణం నరేంద్రకుమార్, క్వాల్‌కం డైరెక్టర్ కల్లూరి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ముందుగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ అతిథులకు పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలు అందజేసి సభకు పరిచయం చేశారు. 2025 అకడమిక్ ఇయర్లో ఫైనలియర్ ఉత్తీర్ణులైన వివిధ శాఖలకు చెందిన 1100 మంది బీటెక్, ఎంటెక్ విద్యార్థులకు డిగ్రీ పట్టాలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ మద్దిశెట్టి వాసుబాబు మాట్లాడుతూ విద్యార్థులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు నిబద్ధత, విలువలు పాటించారన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి, కళాశాల డీన్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్ కే రూప ఆకేష్, పరీక్షల నియంత్రణాధికారి జి.ఇ.బాబు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు, కాలేజీ యాజమాన్యం

15/06/2025 | Prakasam(Ongole) | Page : 3
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

# నైపుణ్యాభివృద్ధితో ఉన్నత అవకాశాలు

ఒంగోలు గ్రామీణం, **న్యూస్‌టుడే:** దక్షిణ బైపాస్‌లోని ఎస్‌జీవీఎస్ కల్యాణ మండపంలో పేస్ ఇంజినీరింగ్ కళాశాల తృతీయ స్నాతకోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల వైస్ ఛైర్మన్ మద్దిశెట్టి వాసుబాబు మాట్లాడుతూ... ప్రస్తుత పోటీ ప్రపంచానికి అసరమైన నైపుణ్యాలను విద్యార్థులు పెంపొందించుకోవాలన్నారు. అప్పుడే ఉన్నత అవకాశాలు సొంతం చేసుకోవచ్చన్నారు. డిగ్రీ పట్టభద్రులైన విద్యార్థులను... వారిని ఉన్నతంగా తీర్చిదిద్దిన అధ్యాపకులను అభినందించారు. కళాశాల కార్యదర్శి మద్దిశెట్టి శ్రీధర్, టీసీఎస్ డెలివరీ హెడ్ ఎం.ఎస్.సుబ్రహ్మణ్యం, సీఐఐ వైస్ ఛైర్మన్ శరణం నరేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పట్టాలు అందజేస్తున్న కళాశాల వైస్ ఛైర్మన్ వాసుబాబు, కార్యదర్శి శ్రీధర్ తదితరులు

Date : 15/06/2025 EditionName : ANDHRA PRADESH( PRAKASAM ) PageNo : 06

Hans India

# PACE holds third convocation

- **MS Subrahmanyam emphasises the critical importance of judicious career selection**
- **Degrees were awarded to students who successfully completed their final year in the 2025 academic session**

HANS NEWS SERVICE
ONGOLE

THE PACE Institute of Technology and Sciences hosted its third convocation ceremony with grand distinction here on Saturday. College Chairman Dr Maddisetty Venugopal, TCS Delivery Head MS Subrahmanyam, CII (AP) Vice-Chairman Saranam Narendra Kumar, and Qualcomm Director of Software Engineering Kalluri Srinivasa Reddy participated in the convocation.

College Secretary and Correspondent Dr Maddisetty Sridhar formally welcomed and felicitated the esteemed guests with bouquets, garlands, and mementos. He lauded the graduates for embodying the core values instilled by the educators, which he noted were instrumental in nurturing responsible citizens. Chief Guest MS Subrahmanyam emphasised the critical importance of judicious career selection and the cultivation of relevant skills for aspiring engineers in today's landscape. He reiterated the institution's commitment to academic excellence, highlighting its provision of superior engineering education integrated with vocational training from the outset. College Principal Dr GVK Murthy congratulated all graduates, urging them to apply their intelligence and knowledge for the collective benefit of academia and national development.

Earlier, Controller of Examinations GE Babu, extending warm welcome to the faculty, parents, and graduating students, expressed immense pride in conferring degrees upon students from a wide array of disciplines.

The degrees were awarded to students who successfully completed their final year in the 2025 academic session. K Roopa Akkesh, Dean of Training and Placements, announced that approximately 70 percent of eligible graduates secured positions in 30 reputable organisations. She also highlighted the gratifying fact that many students found employment in firms comparable to leading software corporations.



Dr Maddisetty Sridhar, College secretary and correspondent, TCS Delivery Head MS Subrahmanyam, CII (AP) Vice-Chairman Saranam Narendra Kumar, and Qualcomm Director of Software Engineering Kalluri Srinivasa Reddy lighting the traditional lamp to mark the graduation day celebrations at PACE Institute of Technology and Sciences in Ongole



15 Jun 2025 - Page 7

# పేస్‌లో ఘనంగా తృతీయ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు





**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**

స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలకి సంబంధించి తృతీయ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం ఎస్‌జివిఎస్ కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల వైస్ చైర్మన్ మద్దిశెట్టి వానుబాబు, ఎం.ఎస్ సుబ్రహ్మణ్యం (డెలివరీ హెడ్ టిసిఎస్), శరణం నరేంద్ర కుమార్ (వైస్ చైర్మన్ సిఐఐ ఆంధ్రప్రదేశ్) మరియు కల్లూరి శ్రీనివాసరెడ్డి (డైరెక్టర్ సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్)హాజరైనారు. ఈ కార్యక్రమంలో ముందుగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ అతిథులకు పుష్పగుచ్ఛాలు, పూలమాల, జ్ఞాపికలతో సత్కరించి సభకు పరిచయం చేశారు. పరీక్షా నియంత్రణాధికారి జీ.ఇ.బాబు అధ్యాపకులను, తల్లిదండ్రులను మరియు పట్టభద్రులందరికీ స్వాగతం పలికి సభను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ మద్దిశెట్టి వాసు బాబు మాట్లాడుతూ విద్యార్థులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల నిబద్ధత విలువలను పాటించారని అలాగే కళాశాల నుండి గ్రాడ్యుయేట్స్ అయినా ప్రతి ఒక్కరిని అభినందించారు. ముఖ్యఅతిథిగా హాజరై నఎం.ఎస్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ యువ ఇంజనీర్లు సరైన కెరీర్‌ని ఎంచుకొని అందుకు తగిన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలియజేశారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ మా కళాశాలలో నాణ్యమైన ఇంజనీరింగ్ విద్యతోపాటు ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్య శిక్షణను మొదటి సంవత్సరం నుండే కల్పిస్తున్నారని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి మాట్లాడుతూ పట్టభద్రులందరినీ అభినందిస్తూ మీ యొక్క తెలివితేటలు మరియు విద్యా సమాజానికి, దేశ అభివృద్ధికి ఉపయోగపడాలని తెలియజేశారు. కళాశాల పరీక్షా నియంత్రణాధికారి జీ.ఇ.బాబు మాట్లాడుతూ 2025 అకాడమిక్ ఇయర్లో ఫైనల్ ఇయర్ చదివి ఉత్తీర్ణులైన కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఐటి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ బ్లాక్ చైన్ టెక్నాలజీ, మెకానికల్, సివిల్, అలాగే మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ సహా వివిధ శాఖలకు చెందిన 1100 మంది బి. టెక్ మరియు ఎం. టెక్ విద్యార్థులకు అందరికీ డిగ్రీ పట్టాలను అందజేయడం సంతోషంగా ఉన్నదని హర్షం వ్యక్తం చేశారు. కళాశాల డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ కె రూప అకేష్ మాట్లాడుతూ కాలేజ్ ప్లేస్‌మెంట్ సెల్ ద్వారా, 30 ప్రసిద్ధ సంస్థలలో అర్హత కలిగిన గ్రాడ్యుయేట్లలో 70 మంది ఉన్నత ఉద్యోగాలను సాధించారని హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఈ సంవత్సరం విద్యార్థులు సాఫ్ట్వేర్ ఉద్యోగాలకు సమానంగా కోరు కంపెనీలో ఉద్యోగాలు సాధించడం చాలా ఆనందంగా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది, 2021, 2022 అడ్మిషన్ బ్యాచ్‌ల విద్యార్థులు పాల్గొని తృతీయ గ్రాడ్యుయేషన్ డేని ఘనంగా విజయవంతం చేశారు.